



# మనం

MANAM చిత్తూరు । తిరుపతి

బుధవారం 17 జూన్ 2026

4 పేజీలు





## శ్రీలక్ష్మీనారాయణ సన్నిధిలో వైభవంగా శ్రీ పెరియాళ్వార్ ఉత్సవాలు ప్రారంభం



● జూన్ 25న గరుడ–గజ వాహనాలపై స్వామివారు, పెరియాళ్వార్ దివ్య విహారం

తిరుపతి జూన్16 మనం న్యూస్: తిరుపతి లోనిశ్రీగోవిందరాజస్వామివారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి ఆలయంలో శ్రీ వైష్ణవ సంప్రదాయ మహామహుడు, శ్రీమహావిష్ణువు పరమభక్తుడు అయిన శ్రీ పెరియాళ్వార్ ఉత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా ఆరంభమయ్యాయి. ఈ ఉత్సవాలు జూన్ 25వ తేదీ వరకు భక్తిశ్రద్ధలతో కొనసాగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం, సాయంత్రం శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీచిన్నజీయర్ స్వామి తమ శిష్యబృందంతో కలిసి శ్రీ పెరియాళ్వార్ సన్నిధిలో దివ్యప్రబంధ పాశురాలను భక్తిపూర్వకంగా నివేదించి ఆధ్యాత్మిక సౌరభాన్ని వెదజల్లారు. శ్రీమహావిష్ణువు అనుగ్రహాన్ని పొందిన మహాభాగవతుడు, శ్రీ ఆండాళ్ అమ్మవారి తండ్రి అయిన శ్రీ పెరియాళ్వార్ తులసీమాలలను స్వయంగా తయారు చేసి ప్రతిరోజూ స్వామివారికి సమర్పించేవారని, ఆయన రచించిన పాశురాలు నేటికీ వైష్ణవ సంప్రదాయానికి ఆధ్యాత్మిక మార్గదర్శకంగా నిలిచాయని అర్చకులు వివరించారు. ఉత్సవాల చివరి రోజైన జూన్ 25న ఉదయం శ్రీ పెరియాళ్వార్‌కు తిరుమంజనం నిర్వహించనున్నారు. అనంతరం 2లో

గంజాయి మరియు మాదక ద్రవ్యాల నిర్మూలనకు

# జిల్లా పోలీసుల ఉక్కుపాదం

## యువత భవిష్యత్తుతో చెలగాటమాడేవారిని ఉపేక్షించం

● జిల్లా ఎస్పీ తుషార్ డూడి



చిత్తూరు జూన్16మనం న్యూస్:

జిల్లాలో గంజాయి,ఇతర మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా, విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీసు శాఖ నిరంతరాయంగా ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఒక ప్రకటనలో తెలిపారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనను అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక దాడులు, వాహన తనిఖీలు, నిఘా చర్యలు, అవగాహన కార్యక్రమాలు, డ్రగ్ టెస్టింగ్ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

2026 జనవరి నుండి నేటి వరకు జిల్లా పోలీసు శాఖ చేపట్టిన మాదక ద్రవ్యాల నిరోధక చర్యలలో భాగంగా, 28 లక్షల విలువైన 151 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోగా, 18 కేసులు నమోదు చేసి, 8 లక్షలు విలువ గల 5 వాహనాల స్వాదీనం మరియు 36 మంది నిందితులను అరెస్టు చేయడం జరిగింది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై జిల్లా పోలీసు శాఖ నిరంతర ప్రత్యేక చర్యలు కొనసాగిస్తోందని ఎస్పీ తెలిపారు.జిల్లాలో యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రత్యేకంగా డ్రగ్ డిటెక్షన్ టెస్టింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ తెలిపారు. వివిధ హాస్టళ్లు, ప్రజా ప్రదేశాలు, అనుమానిత ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీలలో 260 మందికి డ్రగ్/గంజాయి టెస్టులు నిర్వహించగా, 18 మంది పాజిటివ్‌గా గుర్తించబడ్డారని తెలిపారు. పాజిటివ్‌గా గుర్తించబడిన వారిపై చట్టపరమైన చర్యలతో పాటు అవసరమైన కౌన్సెలింగ్ మరియు 2లో





## మహిళల భద్రతకు జిల్లా పోలీసులు ప్రత్యేక ప్రాధాన్యత.

● రేణిగుంటలో మహిళలపై నేరాల నివారణపై అవగాహన కార్యక్రమం

రేణిగుంట జూన్16 మనం న్యూస్:తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు,ఆదేశాల మేరకు రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలో మహిళల భద్రత, మహిళలపై జరిగే నేరాల నివారణ లక్ష్యంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.రేణిగుంటలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రేణిగుంట ఎస్‌డీపీవో, రేణిగుంట 4లో

## ఉగ్రాణం ఇన్స్పెక్టర్ ప్రసాద్ కు ఘన సత్కారం



తిరుపతి రూరల్ మనం న్యూస్:తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఉగ్రాణం ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ బదిలీపై తిరుమల శ్రీవారి ఆలయ పోటు ఇన్స్పెక్టర్ గా వెళుతున్న టి.ప్రసాద్ ను ఆలయాధికారులు ఘనంగా సత్కరించారు. మంగళవారం ఆలయంలోని డిప్యూటీ ఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో ఆయన్ను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన విధి నిర్వహణలో కనబరిచిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏవిఎస్వో రాధాకృష్ణ, సూపరింటెండెంట్ శ్రీవాణి, ఇన్స్పెక్టర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమర్నాథ్ గౌడ్ ఆత్మకు శాంతి: బీసీ నాయకులు



● కూటమి ప్రభుత్వంలో బీసీలకు న్యాయం జరుగుతున్నది

తిరుపతి ప్రెస్ క్లబ్ మే 16 మనం న్యూస్ : గత వైసిపి ప్రభుత్వ పాలనలో బీసీలపై అరాచకాలు చేసి అమర్నాథ్ గౌడ్ మరణానికి కారకులైన వైసీపీ మొక్కలు నేటితో 3 సంవత్సరములు అయినదని అమర్నాథ్ గౌడ్ ఫోటోలు పట్టుకుని ఆత్మకు శాంతి కలగాలని. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో బీసీలకు అన్ని విధాలా న్యాయం జరుగుతున్నదని తిరుపతి తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులతో కలిసి నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం అన్నారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ నాయకులు మాట్లాడుతూ 2023 జూన్ 16వ తేదీన బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం రాజవోలు గ్రామం చెందిన పదవ తరగతి విద్యార్థి అమర్నాథ్ గౌడ్ దారుణ హత్యకు గురైయ్యాడని చెప్పారు. తన సోదరిని వేధించిన వైసీపీ మూకలను అమర్నాథ్ గౌడ్ ధైర్యంగా ప్రశ్నించడమే అతని ప్రాణాలు తీశారని,పట్టపగలు అమర్నాథ్ గౌడ్ పై పెట్రోల్ పోసి తగులపెట్టేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో ఉన్నత భవిష్యత్తు గురించి కలలు కన్నా అమర్నాథ్ గౌడ్ అతి దారుణంగా హత్యకు గురవడం అందరిని కలచి వేసిందన్నారు. అమర్నాథ్ గౌడే కాకుండా బీసీలైన తోట చంద్రయ్య, నందం సుబ్బయ్య సైతం వైసీపీ మూకల దాడుల్లో హతమయ్యారన్నారు. వైసిపి నిరంకుశ పాలనను ప్రశ్నించిన వారిని నిర్దాక్షిణ్యంగా అణగదొక్కారని, అక్రమ కేసులు పెట్టారని, అరెస్టులు చేసి జైలుకు పంపారని అన్నారు. అప్పటి వరకు బీసీలకు అమలవుతున్న సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని, బీసీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని, బిసి భవనాలు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలను నిలిపివేశారని తెలిపారు. అయితే నేడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీల సంక్షేమం, అభివృద్ధికి చర్యలు తీసుకుంటోందని అన్ని విధాల ఆదుకోవడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ నాయకులు గాండ్ల కార్పొరేషన్ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథ , యాదవ సాధికార కమిటీ రాష్ట్ర మెంబర్ సత్తు మధుసూదన్ యాదవ్,తాళ్లపాక గంగమ్మ గుడి బోర్డ్ మెంబర్ అశోక్, వడ్డెర సాధికార కమిటీ పార్లమెంట్ కన్వీనర్ శ్రీరాములు, శాలివాహన పార్లమెంట్ కన్వీనర్ ఆముదాల తులసీదాస్, టిఎన్టియుసి రాష్ట్ర సెక్రెటరీ శ్రీనివాసులు బీసీ నాయకులు గోవిందా చారి తదితరులు పాల్గొన్నారు

రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు

# నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

● జిల్లా కలెక్టర్ డా,, ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి, జూన్ 16, మనం న్యూస్:రైల్వే ప్రాజెక్ట్ పనులు,శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, కృష్ణపట్నం పోర్ట్, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు,జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పి డి లు, రైల్వే ప్రాజెక్టు అధికారి, సదరన్ రైల్వే అధికారి, తిరుపతి,నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎల్. శివకుమార్, టి టి డి ఎస్టేట్ అధికారి, ఎస్ ఈ ఇరిగేషన్ ,ఆర్ అండ్ బి ఎస్ ఈ,రాజా నాయక్, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారి, ఏపీఐఐసీ అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, 3 కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, టీటీడీ ఉద్యోగస్తులకు కేటాయించిన ఇళ్ల స్థలాలపై కూడా త్వరిత గతిన చర్యలు తీసుకొని పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, తిరుపతి,సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, దేవేంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, రోజ్ మాండ్,ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అధికారి రాంప్రసాద్ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్,సంబంధిత తహసీల్దార్లు,డెప్యూటీ తహసీల్దార్లు,సెక్షన్ ఆధికారులు భాస్కర్, చైతన్య, శివప్రసాద్, భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హోంమంత్రిపై అమర్నాథ్ అనుచిత వ్యాఖ్యలు.



● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అన్న అనిత యాదవ్.

● తిరుపతి టిడిపి మహిళల ఆగ్రహం

తిరుపతి ప్రెస్ క్లబ్ మే 16 మనం న్యూస్ : రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితపై వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై తిరుపతి తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అన్న అనిత యాదవ్ మాట్లాడుతూ గుడివాడ అమర్‌నాథ్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల పట్ల దౌర్జన్యాలకు, అనుచిత తీరుకు వైఎస్సార్‌సీపీ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని ధ్వజమెత్తారు. గతంలో నారా భువనేశ్వరి లాంటి ఉన్నత వ్యక్తిత్వం కలిగిన మహిళను సైతం శాసనసభ సాక్షిగా కించపరిచి మాట్లాడిన చరిత్ర వైసీపీ నేతలదని మండిపడ్డారు. మహిళలను అవమానించడం, వారిపై అరాచకాలకు పాల్పడటం వల్లే రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పారని, అందుకే గత ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి కేవలం 11 సీట్లకే పరిమితమైందని ఆమె ఎద్దేవా చేశారు.ఒక దళిత మహిళ స్వశక్తితో, ఎన్నో అడ్డంకులను దాటుకుని ఈ స్థాయికి వస్తే, ఆమెను గౌరవించడం విడిచిపెట్టి 'మేకప్ మంత్రి' అంటూ చౌకబారు విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. హోంమంత్రి అనిత పై ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేసిన గుడివాడ అమర్నాథ్‌ను వైఎస్సార్‌సీపీ అధిష్టానం తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నాడు నారా భువనేశ్వరి ని, నేడు హోంమంత్రి అనిత ని కించపరిచిన వైసీపీ నేతలకు మహిళా లోకం క్షమించదు. మహిళల పట్ల దౌర్జన్యంగా వ్యవహరించడం వల్లే వైసీపీ 11 స్థానాలకు పరిమితమైంది. గుడివాడ అమర్నాథ్ ని వైసీపీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలి. లేనిపక్షంలో వైఎస్సార్‌సీపీ నేతలకు మహిళలే రోడ్లపై తగిన బుద్ధి చెబుతారు."అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి అన్న అనిత యాదవ్, అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి, పూరిమిట్ల కుమారమ్మ డాక్టర్ . చందన స్రవంతి, తిరుపతి టౌన్ మహిళా అధ్యక్షురాలు శాంతమ్మ, తిరుపతి పార్లమెంట్ సెక్రటరీ రేవతి, తిరుపతి టౌన్ జనరల్ సెక్రెటరీ అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్, మే నెలల్లో రికార్డు స్థాయిలో టీటీడీ భక్తుల లగేజీ డెలివరీ సేవలు

● అర కోటి మందికి పైగా భక్తులకు లగేజీ సురక్షంగా జమ - బట్వాడా

● తిరుమలలో భక్తుల లగేజీ భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు

● 345 మంది సిబ్బందితో 66 కౌంటర్లలో మూడు షిఫ్టుల్లో నిరంతర సేవలు



తిరుమల, జూన్ 16, మనం న్యూస్:శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు టీటీడీ విస్తృత స్థాయిలో లగేజీ డిపాజిట్ మరియు డెలివరీ కేంద్రాలను ఏర్పాటు చేసి సమర్థవంతంగా నిర్వహిస్తోంది.భక్తులు శ్రీవారి దర్శనం, కాలినడక యాత్ర సమయంలో తమతో తీసుకువచ్చే లగేజీ, బ్యాగులు, సెల్ ఫోన్లను భద్రంగా ఉంచుకునేందుకు తిరుమలలో మరియు కాలినడక మార్గాల్లో కలిపి మొత్తం 65 కౌంటర్లు 2లో

"మత్తుకు దూరంగా ఉండండి -

# భవిష్యత్తును కాపాడుకోండి"

## అంటూ శ్రీ సిటీ పోలీసుల అవగాహన కార్యక్రమాలు.

● గంజాయి నిర్మూలనకు శ్రీ సిటీ సబ్ డివిజన్‌లో ప్రత్యేక కార్యాచరణ.

● బయో-చెక్ కిట్లతో పరిశ్రమల కార్మికులకు మెగా గంజాయి పరీక్షలు.

● గంజాయి వినియోగదారులను గుర్తించి కౌన్సిలింగ్ ద్వారా మార్పుకు చర్యలు.

● "డ్రగ్స్ ఫ్రీ శ్రీ సిటీ" లక్ష్యంతో నిరంతర చర్యలు కొనసాగిస్తున్న పోలీసులు.



తిరుపతి జిల్లా : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారి పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ శాఖ విస్తృత చర్యలు చేపడుతోంది. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం, సమాజాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిధిలోని ప్రతి సబ్ డివిజన్‌లో సంబంధిత డీఎస్పీల ఆధ్వర్యంలో "మెగా గంజాయి టెస్టింగ్" కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అనుమానిత ప్రాంతాలు, పరిశ్రమలు, కార్మికుల సమూహాలు మరియు ఇతర గుర్తించిన ప్రదేశాల్లో బయో-చెక్ కిట్ల ద్వారా 2లో

## పోటా పోటీగా సౌత్ జోన్ క్రికెట్

2లో

## యువశక్తి టీం కోఫౌండర్ జాఫర్ భాషా జన్మదిన వేడుకలు




మదనపల్లె జూన్ 16,మనం న్యూస్: యువశక్తి టీం ఫౌండర్ గణేష్ ఆధ్వర్యంలో ఫౌండర్ జాఫర్ భాషా జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సమేతంగా ఆశ్రమంలోని చిన్నారులతో వారి విలువైన సమయాన్ని గడిపి పిల్లలకు ఇష్టమైన తినుబండారాలు పండ్లు ఎగ్ పఫ్లు అందించారు.. ఈ సందర్భంగా సంస్థ జనరల్ సెక్రటరీ ఏ కవిత రాణి మాట్లాడుతూ యువశక్తి ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది దాతలు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థకు పరిచయం చేస్తూ వారి ఇంటిలోని శుభకార్యాలను సంస్థ లోని పిల్లలకు అన్నదానం విద్యాదానం నిత్యవసర సరుకులు ద్వారా సాయపడుతున్నటువంటి యువశక్తి ఫౌండర్ గణేష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపి సంస్థ జ్ఞాపికను అందజేశారు

## నగరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కుటుంబ బిఎల్ఎలకు అండగా వార్ రూమ్ ఏర్పాటు

బిఎల్ఎల సమస్యల పరిష్కార దిశగా మాజీ మంత్రి ఆర్కే రోజా ఆదేశాలు



నగరి జూన్16మనం న్యూస్,:నగరి నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి కుటుంబ బిఎల్ఏ లకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా మాజీ మంత్రి ఆర్కే రోజా ఆదేశాల మేరకు నగరి నియోజకవర్గ వార్ రూమ్‌ను ఈరోజు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా నగరి వైఎస్ఆర్సిపి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి సంబంధించిన ఎస్ఐఆర్ ప్రక్రియలో బిఎల్ఎలకు ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని ఏ బూత్‌కు సంబంధించిన సమస్య వచ్చినా వెంటనే స్పందించే విధంగా పది మంది సభ్యులతో ప్రత్యేక బృందాన్ని నియమించడం జరిగింది.ఈ వార్ రూమ్ ద్వారా ఫారాలు నింపడం, బిఎల్ఓ సంబంధిత అంశాలు, లీగల్ సమస్యలు, అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎదురయ్యే అన్ని రకాల ఇబ్బందులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రతి బూత్‌కు సంబంధించిన సమస్యలపై వెంటనే స్పందిస్తూ, పార్టీ కుటుంబ బిఎల్ఎలకు అందుబాటులో ఉండనున్నామని పేర్కొన్నారు.అలాగే ప్రతిరోజు ప్రతి బూత్‌లో జరుగుతున్న ఎన్యూమరేషన్ ఫార్మ్స్ ఎన్ని పూర్తి అవుతున్నాయి అనే విషయాన్ని మానిటరింగ్ టీం ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ మానిటరింగ్ వ్యవస్థ ద్వారా పనితీరు సమీక్షించి అవసరమైన మార్గనిర్దేశం ఇవ్వనున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ స్టేట్ లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ రవీంద్ర , అలాగే నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ ఎస్ఐఆర్ పరిశీలకులు జయప్రకాశ్ మాట్లాడుతూ, నగరి నియోజకవర్గంలోని ప్రతి బూత్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఈ వార్ రూమ్ కీలకంగా పనిచేస్తుందని తెలిపారు. పార్టీ కుటుంబ బిఎల్ఎలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే వార్ రూమ్‌ను సంప్రదించాలని సూచించారు.

## జిల్లా పోలీసుల ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు కూడా చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూమాదక ద్రవ్యాలు కేవలం వ్యక్తిగత సమస్య కాదు. ఇది కుటుంబాలను, సమాజాన్ని, దేశ భవిష్యత్తును ప్రభావితం చేసే సామాజిక రుగ్మత. ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను వ్యాప్తి చేయడం అత్యంత ప్రమాదకరమైన నేరం. అలాంటి నేరాలకు పాల్పడే వారిపై జిల్లా పోలీసు శాఖ ఉక్కుపాదం మోపుతుంది, అని ఎస్పీ గారు పేర్కొన్నారు.యువత భవిష్యత్తును నాశనం చేస్తూ అక్రమంగా సంపాదన కోసం గంజాయి వ్యాపారం నిర్వహిస్తున్న వ్యక్తులకు గట్టి హెచ్చరిక జారీ చేస్తూ, గంజాయి విక్రయించి డబ్బు సంపాదిస్తున్నామని కొందరు భావిస్తుండవచ్చు. కానీ వారు సంపాదిస్తున్నది డబ్బు కాదు, యువత జీవితాలపై శాపం. ప్రతి ప్యాకెట్ గంజాయి వెనుక ఒక కుటుంబం కన్నీరు, ఒక విద్యార్థి భవిష్యత్తు, ఒక యువకుడి జీవితం దాగి ఉంటుంది. అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించం అని స్పష్టం చేశారు.అంతేకాకుండా, జిల్లాలో గంజాయి సరఫరా గొలుసును పూర్తిగా ఛేదించేందుకు సాంకేతిక నిఘా, ఇంటెలిజెన్స్ సేకరణ, అంతర్రాష్ట్ర సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఎస్పీ తెలిపారు."గంజాయి విక్రేతలను పట్టుకోవడం మాత్రమే కాదు, ఈ దుష్ట వ్యవస్థకు మూలమైన నెట్‌వర్క్‌లను గుర్తించి గంజాయి మాఫియాను వేర్లతో సహా పెకలించి వేయడమే జిల్లా పోలీసు శాఖ లక్ష్యం. గంజాయి సాగు, రవాణా, విక్రయం లేదా వినియోగానికి పాల్పడే వారెవరైనా చట్టం ముందు సమానమే. ఎంతటి వారైనా ఎలాంటి మినహాయింపు ఉండదు,"* అని ఎస్పీ హెచ్చరించారు.పాఠశాలలు, కళాశాలలు మరియు యువత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై విస్తృతంగా చైతన్యం కల్పిస్తున్నామని తెలిపారు.కొద్దిసేపటి ఆనందం కోసం మాదక ద్రవ్యాల బారిన పడితే జీవితాంతం నష్టపోయే పరిస్థితి వస్తుంది. యువత తప్పుడు ప్రలోభాలకు లొంగకుండా తమ లక్ష్యాలపై దృష్టి సారించాలి,"* అని సూచించారు.

## "మత్తుకు దూరంగా ఉండండి - భవిష్యత్తును కాపాడుకోండి"

(మొదటి పేజీ తరువాయి)

గంజాయి పరీక్షలు నిర్వహిస్తూ, మత్తు పదార్థాల వినియోగాన్ని గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.నేడు శ్రీ సిటీ సబ్ డివిజన్ పరిధిలో, శ్రీ సిటీ డీఎస్పీ శ్రీ బి.వి. శ్రీనివాసులు గారి పర్యవేక్షణలో, శ్రీ సిటీ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ జి. సుధీర్ కుమార్ రెడ్డి మరియు పోలీసు సిబ్బంది వరదయ్యపాలెం మండల పరిధిలోని ఈ-ప్యాక్ (E-Pack) మరియు Hunter Douglas company, కంపెనీ లలో సుమారు 152 మందికి బయో-చెక్ కిట్ల సహాయంతో పరిశ్రమల కార్మికులకు మెగా గంజాయి పరీక్షలు నిర్వహించారు.గంజాయి పరీక్షల్లో పాజిటివ్‌గా గుర్తించిన వ్యక్తులకు చట్టపరమైన చర్యలతో పాటు కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించి, మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబ, ఆర్థిక, సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తున్నారు. వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ సిటీ డీఎస్పీ శ్రీ బి.వి. శ్రీనివాసులు మాట్లాడుతూ, మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజలు, యువత, విద్యాసంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు మరియు తల్లిదండ్రులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. "మత్తుకు దూరంగా ఉండండి – భవిష్యత్తును కాపాడుకోండి" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.

## ఏప్రిల్, మే నెలల్లో రికార్డు స్థాయిలో టీటీడీ భక్తుల లగేజీ డెలివరీ సేవలు

ఏర్పాటు చేసి 345 మంది సిబ్బంది మూడు షిఫ్టుల్లో నిరంతరంగా సేవలందిస్తున్నారు. టీటీడీ కల్పించిన ఈ సేవలను భక్తులు పెద్ద ఎత్తున వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో రికార్డు స్థాయిలో 51,38,976 మంది భక్తులు తమ లగేజీని డిపాజిట్ చేసుకున్నారు. గత ఏడాది ఏప్రిల్ లో 20,75,481 మంది భక్తులు తమ లగేజీని భద్రపరచుకోగా, ఈ ఏడాది ఏప్రిల్ నెలలో 23,15,279 మంది భక్తులు తమ లగేజీని భద్రత పరచుకున్నారు. గత ఏడాది మే నెలలో 23,82,622 తమ లగేజీని భద్రపరచుకోగా, ఈ ఏడాది 28,23,697 మంది భక్తులు తమ లగేజీని భద్రపరచుకున్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ -2026లో ఓటర్ల జాబితా సవరణను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలి

- నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు:జిల్లా కలెక్టర్




తిరుపతి, జూన్ 16,మనం న్యూస్:స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026 కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులతో కలిసి మునిసిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఎన్నికల విభాగ అధికారులతో వర్చువల్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయడం సంబంధిత అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లాలోని కొన్ని బూత్‌లలో మ్యాపింగ్ పురోగతి ఆశించిన స్థాయిలో లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, వెనుకబడిన అధికారులు వెంటనే పనితీరు మెరుగుపరచుకోవాలని ఆదేశించారు.ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని, ఓటర్ల జాబితాలో పొరపాట్లు, డూప్లికేట్ నమోదులు లేదా అర్హత లేని పేర్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మ్యాపింగ్, ఇంటింటి సర్వే, డేటా నవీకరణ తదితర కార్యక్రమాలను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని పేర్కొన్నారు. రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని తప్పనిసరిగా పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన మరియు క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే సమీక్షా సమావేశాలకు గైర్హాజరయ్యే అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత, కచ్చితత్వం, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో తిరుపతి, సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ అధికారులు రామ్మోహన్, దేవేంద్రరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, రోజ్‌మాండ్, ఎన్నికల విభాగ అధికారులు, సూపర్‌వైజర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

## జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్
- నిర్వహణకు జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం




తిరుపతి, జూన్ 16,మనం న్యూస్: ఈ నెల 28,29,30 వ తేదీలలో జరగబోవు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. బాలకృష్ణ నాయక్ తో కలిసి జిల్లాలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలు, పోలియో బూత్‌ల ఏర్పాటు, సిబ్బంది నియామకం, అవగాహన కార్యక్రమాలు, వ్యాక్సిన్ నిల్వలు, రవాణా ఏర్పాట్లు, పర్యవేక్షణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా 0 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. అర్బన్ ప్రాంతంలో మరియు పర్యాటక ప్రదేశాలలో పిల్లలు పోలియో చుక్కలు వేయించుకోకుండా మిస్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని అలాంటి వారిపై దృష్టి సారించి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలియో బూత్‌లతో పాటు బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో ప్రత్యేక మొబైల్ వ్యాక్సినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల ద్వారా అర్హులైన చిన్నారులను గుర్తించి వారికి పోలియో చుక్కలు వేయించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలోని ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు అందించేందుకు సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని, పోలియో చుక్కల కార్యక్రమం 100 శాతం విజయవంతం అయ్యేలా చూడాలన్నారు .జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ.. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 1937 పల్స్ పోలియో కేంద్రాలు, 84 మొబైల్ కేంద్రాలు, 57 ట్రాన్సిట్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లావ్యాప్తంగా 2,59,843 మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. హైరిస్క్ ప్రదేశాలైన గుడారాలు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రదేశాలు వంటి చోట్ల మొబైల్ సిబ్బంది పర్యటించి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శాంతకుమారి, డి సి హెచ్ఎస్ ఆనందమూర్తి, జిల్లా విద్యాశాఖ అధికారి కె వి ఎన్ కుమార్, ఐసిడిఎస్ పిడి వసంతబాయి ప్రోగ్రామ్ ఆఫీసర్లు, మున్సిపల్ ఆఫీసర్లు, డి ఆర్ డి ఏ అధికారులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ గారు వివిధ శాఖల అధికారులతో కలిసి పల్స్ పోలియో బ్యానర్ను మరియు పోస్టర్లను ఆవిష్కరించారు..

## పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాల అమలులో తిరుపతి జిల్లా ముందంజ

- SASA లక్ష్యాలను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలి
- మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- :జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి, జూన్ 16:SASA లక్ష్యాలను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పారిశుధ్యం మరియు వ్యర్థాల నిర్వహణ కార్యాచరణ అంశాల అమలుపై తిరుపతి మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ శారదా దేవి,జిల్లా పంచాయతీ అధికారిణి సుశీల దేవి, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు SASA పరిధిలో చేపట్టిన అన్ని కార్యక్రమాలను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న పారిశుధ్య, వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాల పురోగతిని సమీక్షిస్తూ ఆయన పలు సూచనలు చేశారు.తిరుపతి జిల్లాలోని 807 గ్రామ పంచాయతీల్లో ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతోందని, 654 ఘన వ్యర్థాల శుద్ధి కేంద్రాలు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయని తెలిపారు. సేకరించిన తడి వ్యర్థాలతో వర్మీ కంపోస్ట్ తయారీ చేపట్టి ఇప్పటివరకు 78 టన్నుల వర్మీ కంపోస్ట్ విక్రయం ద్వారా రూ.6 లక్షల ఆదాయం సమకూరిందన్నారు. ఈ ఆదాయాన్ని గ్రీన్ అంబాసిడర్లకు అందజేస్తున్న పైలట్ కార్యక్రమం మంచి ఫలితాలను ఇస్తోందని పేర్కొన్నారు.ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్ల (PWMU) ఏర్పాటులో జిల్లాకు మంజూరైన 10 యూనిట్లలో 8 యూనిట్లు ఇప్పటికే సరఫరా అయ్యాయని, మిగిలిన రెండు యూనిట్లు త్వరలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అన్ని యూనిట్లను ఈ నెలాఖరులోగా పూర్తిస్థాయిలో కార్యాచరణలోకి తీసుకురావాలని ఆయన ఆదేశించారు.స్వచ్ఛ పథం కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల శుభ్రతకు విశేష ప్రాధాన్యత ఇస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు ఆరు విడతల్లో 4,143.38 కిలోమీటర్ల మేర రహదారులను శుభ్రపరచి, 3,795.67 టన్నుల రోడ్డు పక్క వ్యర్థాలను తొలగించినట్లు వెల్లడించారు. కార్యక్రమాన్ని PR-One యాప్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు.గ్రీన్ షాపుల నిర్వహణలో భాగంగా తిరుపతి రూరల్ మండలంలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీ, చంద్రగిరి గ్రామ పంచాయతీలలో పైలట్ ప్రాతిపదికన రెండు గ్రీన్ షాపులు ప్రారంభించామని తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా పునర్వినియోగానికి అనుకూలమైన పొడి వ్యర్థాల సేకరణ, మార్పిడి ప్రక్రియ సమర్థవంతంగా జరుగుతోందన్నారు.అదేవిధంగా గోబర్ధన్ ప్రాజెక్టులు, కమ్యూనిటీ సోక్ పిట్స్, కంపోస్ట్ పిట్స్, కిచెన్ గార్డెన్లు, మ్యాజిక్ డ్రెయిన్లు, FSTP, ISWM, STP ప్లాంట్ల నిర్మాణ పనులు, మంజూరైన యంత్రాలు, వాహనాల సేకరణ, గ్రీన్ షాపులు, నెట్-జీరో హాస్టళ్లు, కొత్త మరుగుదొడ్ల అవసరాల సర్వే, బల్క్ వేస్ట్ జనరేటర్ల ఏర్పాటు వంటి అన్ని ప్రాధాన్యత అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అన్ని మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని కార్యక్రమాలపై లక్ష్యాలు, ఇప్పటివరకు సాధించిన పురోగతి, పెండింగ్ పనులు, పూర్తి చేయవలసిన అంచనా తేదీలతో కూడిన నవీకరిత స్థితి నివేదికలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ మరియు వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో మరింత సమర్థవంతంగా అమలు చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పుత్తూరు, వెంకటగిరి, నాయుడుపేట, సూళ్లూరుపేట, శ్రీ కాళహస్తి మున్సిపల్ కమిషనర్లు డివి నాగేశ్వరరావు, కిరణ్, ఫజులుల్లా, చిన్నయ్య, కృష్ణారెడ్డి, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారిణి దేవి కుమారి, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు పార్వతిప్రియ, మూర్తి, తుడా ఏసి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## పోటా పోటీగా సౌత్ జోన్ క్రికెట్

- అండర్ 16 బాలుర అంతర్ జిల్లాల పోటీలు.
- విజయం సాధించిన కడప జట్టు





వాల్మీకిపురం, జూన్ 16,మనం న్యూస్: వాల్మీకిపురం లోని సిడిసిఏ - జీవీఎస్విఎస్ క్రికెట్ గ్రౌండ్స్ లో జరుగుతున్న అండర్16 బాలుర 3 రోజుల మల్టీ డే టెస్టు మ్యాచ్ పోటీలో గ్రౌండ్ A లో కర్నూలు మరియు నెల్లూరు జట్ల మధ్య మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన కర్నూలు జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 258 పరుగులు చేసి ఆల్ ఔట్ అయినది. ఇందులో రుత్విక్ 159 బాల్స్ లో 96 పరుగులు, వివేక్ 57 బాల్స్ లో 57 పరుగులు చేశారు. నెల్లూరు జిల్లా బౌలర్లు సాయి చరణ్ 3 వికెట్ లకు 39 పరుగులు, సుశాంత్ 3 వికెట్ లకు 61 పరుగులు ఇచ్చారు. తరువాత బ్యాటింగ్ చేసిన నెల్లూరు జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 218 పరుగుల కు ఆల్ ఔట్ అయినది. ఇందులో కర్నూలు జిల్లా బౌలర్ గంగాద్రి 3 వికెట్ లు తీసి 61 పరుగులు ఇచ్చారు. కర్నూలు జట్టు తరువాత రెండవ ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ చేసిన కర్నూలు జట్టు 276 పరుగులు 8 వికెట్లుకు 85.5 ఓవర్లలో చేసి డిక్లేర్ చేసింది. ఇందులో T . నిశాంత్ రెడ్డి 135 పరుగులు 226 బంతుల్లో చేశారు. నెల్లూరు రెండవ ఇన్నింగ్స్ లో 135/3 35.5 ఓవర్లలో చేసింది. ఇందులో J. బెన్ యాన్ 51 పరుగులు 77 బంతుల్లో, సాయి యశ్వంత్ 52 పరుగులు 78 బంతుల్లో చేశారు.B గ్రౌండ్ లో కడప, అనంతపురం జట్ల మధ్య మ్యాచ్ జరగగా కడప జట్టు మొదటి ఇన్నింగ్స్ లో మొదట బ్యాటింగ్ చేసి 63.3 ఓవర్లలో 316 పరుగులు చేసి ఆల్ ఔట్ అయినది తరువాత అనంతపురం జట్టు 65.5 ఓవర్ లలో 288 పరుగులకు ఆల్ అవుట్ అయినది.. ఇందులో అనంతపురం జట్టు ప్లేయర్ పంకజ్ మీనా 161 బాల్స్ లో 118 పరుగులు, చేయగా కడప జట్టు బౌలర్ వర్సిత్ కుమార్ 7 వికెట్లు తీసి 62 పరుగులు ఇచ్చారు . కడప జట్టు రెండో ఇన్నింగ్స్ లో 80.4 ఓవర్లలో 8 వికెట్లు కు 471 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. ఇందులో ఏండీ ఫైజాన్ 149బాల్స్ లో 126 పరుగులు, సాయి కృష్ణ చైతన్య 215 బాల్స్ లో 191 పరుగులు చేశారు. తరువాత 500 పరుగులు లక్ష్యంతో బరిలో దిగిన అనంతపురం జట్టు తన రెండో ఇన్నింగ్స్ లో 255 పరుగులుకు 51.2 ఓవర్ లలో ఆల్ ఔట్ అయింది.ఇందులో ఆదినారాయణ 88 పరుగులు 121 బంతుల్లో,ప్రణధీర్ 51 పరుగులు 73 బంతుల్లో చేశారు.దీంతో కడప 244 పరుగుల తేడాతో విజయం సాధించింది కడప బౌలర్లలో వర్షిత్ కుమార్ 6/62 తీసుకోవడం జరిగిందని సీ డీ సీ ఏ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ కుమార్ తెలిపారు.

## దివ్యాంగులకు ఉచిత ఆధునిక కృత్రిమ కాళ్ల అమరిక శిబిరం

● ఆదర్శ ప్రత్యేక ప్రతిభావంతుల సేవా సమితి పిలుపు

పీలేరుజులై 16 మనం న్యూస్:వై.ఎస్.ఆర్ (కడప) అన్నమయ్య జిల్లాల్లోని దివ్యాంగుల కోసం జులై 2026 నెలలో ఉచిత ఆధునిక వెయిట్‌లెస్ కృత్రిమ కాలు అమరిక 'అమెరికా శిబిరం' నిర్వహించబడుతుందని ఆదర్శ ప్రత్యేక ప్రతిభావంతుల సేవా సమితి అధ్యక్షులు పి.వి.చలపతి, కార్యదర్శి కే. వి. రమణ మంగళవారం మీడియాకు ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 51,000/- విలువైన ఈ అత్యాధునిక కృత్రిమ కాళ్లను అర్హులైన దివ్యాంగులకు పూర్తిగా ఉచితంగా అందించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రెండు జిల్లాల్లోని అర్హులైన ప్రతిభావంతులు (దివ్యాంగులు) ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శిబిరం ప్రక్రియ ముఖ్యాంశాలు:కొలతలు తీసుకోవడం: జులై నెలలో లబ్ధిదారులకు సంబంధించిన కాలు కొలతలు తీసుకోవడం జరుగుతుంది.ఉచిత అమరిక కొలతలు తీసుకున్న సుమారు 10 రోజుల వ్యవధిలోనే రూ. 51,000/- విలువైన ఆధునిక వెయిట్‌లెస్ కృత్రిమ కాలును ఉచితంగా అమరుస్తారు.పరిమితి: ఈ శిబిరం కేవలం వై.ఎస్.ఆర్ కడప అన్నమయ్య జిల్లాల దివ్యాంగులకు మాత్రమే పరిమితం.పేరు నమోదుకు కావలసిన వివరాలు (వాట్సాప్ ద్వారా పంపవచ్చు):శిబిరంలో పాల్గొనదలచిన వారు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని వివరాలను వాట్సాప్ ద్వారా పంపవలసి ఉంటుందని లబ్ధిదారుని ఫోన్ నంబర్ఆధార్ కార్డ్ నకలు (జెరాక్స్)కాలు ఎంతవరకు తొలగించబడిందో స్పష్టంగా కనిపించే ఫోటోపేరు నమోదు మరియు సంప్రదింపులకై ఫోన్ నంబర్లు:వివరాల నమోదు కోసం క్రింది ప్రతినిధులను సంప్రదించవచ్చు:BM. హుస్సేన్ / D. రమేష్మొబైల్ నంబర్లు: 8074623993, 9182778324, 9701733292ల్యాండ్ లైన్ నంబర్: 08562-295480కార్యాలయ చిరునామా:విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ,D బ్లాక్, కొత్త కలెక్టర్ కార్యాలయం,వై.ఎస్.ఆర్ కడప జిల్లా. సంప్రదించాలని కోరారు.

## క్రమ పద్ధతిలో టీ బి కి మందులు వాడితే నివారణ సులభం: డాక్టర్లు



పిచ్చాటూరు జూన్ 16 మనం న్యూస్ :ప్రాథమిక దశలో టీబీ వ్యాధిని గుర్తించి క్రమ పద్ధతిలో మందులు వాడితే వ్యాధి నివారణ సులభం అవుతుందని స్థానిక పిహెచ్సి డాక్టర్లు ధనుష్, ముని చరిత్రలు తెలిపారు. మంగళవారం స్థానిక ఆరోగ్య కేంద్రం నందు ప్రధానమంత్రి టిబి ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరుగుతుందన్నారు.150 మందికి హ్యాండ్ హెల్డ్ ఎక్స్రే ద్వారా ఎక్స్రేలు తీశామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా రిపోర్టులు సాయంత్రానికల్లా రోగులకు అందిస్తామన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన ప్రతి ఒక్కరికి ఉచితంగా మందులు అందిస్తామన్నారు. మద్యపానము ధూమపానము అలవాటు ఉన్న వారితో పాటు డయాబెటిస్ ఉన్నవారు 60 సంవత్సరాలకు పైబడిన వారు టిబి కేసులు ఇంట్లో ఉన్నవారు తప్పనిసరిగా ఏ ఐ ద్వారా ఎక్స్రేల్ తీసుకోవడం మంచిదన్నారు. కార్యక్రమంలో సి హెచ్ ఓ ,శివయ్య సూపర్వైజర్లు రాజారావు వెంకటలక్ష్మి టీబీ పర్యవేర్చకులు సుందర మూర్తి, నవీన్, టిబి హెల్త్ విజిటర్ రాజశేఖర్ ఎం.ఎల్.హెచ్పోలు, ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం

● తోటంబేడు మండలంలో గ్రామ సచివాలయంలో




సంగమిత్రలు, ద్వాక్రా కమిటీ సభ్యులు, స్థానిక మహిళలతో పోలీసుల సమావేశం. మహిళలపై నేరాల నివారణ, చట్టపరమైన రక్షణ చర్యలపై అవగాహన.మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ అందిస్తున్న సేవల వివరాలపై సూచనలు.తోటంబేడు మండలం లో మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్ సుబ్బరాయుడు ఐపిఎస్., గారి ఆదేశాల మేరకు మహిళల భద్రతపై తోటంబేడు మండలం లోని గ్రామ సచివాలయంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మరియు తోటంబేడు ఎస్ఐ, 2 టౌన్ పోలీస్ స్టేషన్ మహిళా ఎస్ఐ, తోటంబేడు మండల గ్రామీణ మహిళా పోలీసులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల సంగమిత్రలు, ద్వాక్రా కమిటీ సభ్యులు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మహిళలపై జరుగుతున్న నేరాల నివారణ, గృహహింస, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, అత్యవసర సమయాల్లో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన కల్పించారు.బి.ఎన్. కండ్రిగ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గారు మాట్లాడుతూ "మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. మహిళలు తమ హక్కులు, చట్టపరమైన రక్షణపై అవగాహన కలిగి ఉండాలి. ఎలాంటి సమస్య వచ్చినా భయపడకుండా పోలీస్ శాఖను సంప్రదించాలి. మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది. మహిళలపై నేరాలను అరికట్టడంలో సమాజంలోని ప్రతి వర్గం భాగస్వామ్యం కావాలి" అని తెలిపారు. అత్యవసర సమయంలో డయల్ 112 నంబర్‌కు, మహిళా హెల్ప్‌లైన్ 181కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష - రూ.6లక్షల జరిమానా

● తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి



తిరుపతి క్రైమ్, జూన్ 16,మనం న్యూస్:ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి మంగళవారం తీర్పు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం కఠిన చర్యలు అమలు చేస్తోంది. ఆర్ఎస్ఏఎస్టీఎఫ్ హెడ్ ఎల్ సుబ్బారాయుడు గారు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 74/2018 కేసులో ఈ ముద్దాయి పెరుమాళ్లపల్లి బీటు, టీఎన్ పాళెం సెక్షన్, తిరుపతి రేంజ్ పరిధిలో అరెస్టయ్యాడు. ఈ వ్యక్తి తమిళనాడు, వేలూరు జిల్లా అనైకట్టు తాలూకా, పెరియపట్టి గ్రామానికి చెందిన ముత్తు ఎలుమలై, కాగా ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.



## బీసీ భవనం ఏర్పాటు కు వినతి.

శ్రీకాళహస్తి, జూన్ 16,మనం న్యూస్. జాతీయ బిసి సంక్షేమ సంఘం శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జ్ రమణయ్య తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని కలిసి పూలమాల శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన శ్రీకాళహస్తి పట్టణంలో బీసీ భవనాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని కోరారు. అందుకు ఎమ్మెల్యే స్పందించి భవనాన్ని ఏర్పాటు చేస్తామని బీసీ నాయకులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీసీ నాయకులు పాల్గొన్నారు.

## బుచ్చినాయుడు కండ్రిగ లో పల్స్ పోలియోపై శిక్షణ



బుచ్చినాయుడు కండ్రిగ, జూన్ 16,మనం న్యూస్. జూన్ నెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమం పై బుచ్చినాయుడు కండిగ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి, ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు ఆశ కార్యకర్తలకు ఆరోగ్య సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.పోలియో జబ్బు మనదేశంలో పూర్తిగా నిర్మూలించబడినప్పటికీ పొరుగు దేశాలైన పాకిస్తాన్, కజకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్ దేశాలలో పోలియో కేసులు నమోదవుతున్నందువలన వలసదారుల ద్వారా ఈ పోలియో జబ్బు మరల మన దేశంలో వచ్చేటటువంటి అవకాశం ఉన్నందువలన ముందస్తు జాగ్రత్తగా ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రభుత్వం వారు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. నిర్దేశించిన బూతుల ద్వారా ప్రతి గ్రామములోని ఐదు సంవత్సరంలోపు పిల్లలందరికీ రెండు చుక్కలు వేయడం ద్వారా, ఆరోజు వేసుకోనటువంటి పిల్లలకు మరుసటి రెండు రోజులు ఇంటింటికి వెళ్లి వారికి కూడా పూర్తిగా పోలియో డ్రాప్స్ వేయాలని ఆదేశించారు.

## మూర్ఛతో పడిపోయిన భక్తుడికి అరగంట పాటు అందుబాటులో లేని అంబులెన్స్.

శ్రీకాళహస్తి,జూన్ 16,మనం న్యూస్.

ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర దేవస్థానంలో సిబ్బంది నిర్లక్ష్యం భక్తుల విమర్శలకు దారితిసింది. దేవస్థానం మూడో గేటు వద్ద ఓ భక్తుడు మూర్ఛ వ్యాధితో కుప్పకూలి తీవ్రరక్తగాయాలపాలయ్యాడు.అయితే అరగంట పాటు దేవస్థానం అంబులెన్స్ కోసం ఎదురుచూసినా ఫలితంలేకుండాపోయింది.మంగళవారం మధ్యాహ్నం స్వామివారి దర్శనానికి వచ్చిన ఓ భక్తుడు మూడో గేటు సమీపంలో హఠాత్తుగా మూర్ఛతో కిందపడిపోయాడు.పడిన వేగానికి తలకు, ముఖానికి బలమైన గాయాలై రక్తస్రావం అయింది. వెంటనే అక్కడున్న భక్తులు దేవస్థానం సిబ్బందికి సమాచారం అందించి, దేవస్థానం అంబులెన్స్‌కు ఫోన్ చేశారు.అయితే అరగంట గడిచినా అంబులెన్స్ రాకపోవడంతో చేసేదేమీ లేక చివరకు తోటి భక్తులు ఆటోలో బాధితుడిని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హోంమంత్రి పై మాజీ మంత్రి అమర్నాథ్ వాఖ్యలు విచారకరం.

● ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి.



శ్రీకాళహస్తి, జూన్ 16,మనం న్యూస్:ఉపాధ్యాయ వృత్తిలో ఉంటు ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, చంద్రబాబునాయుడు పిలుపుతో ప్రజలకు సేవ చేద్దాం అనే దృక్పథంతో రాజకీయాలలో అడుగుల వేసి తన స్వయంకృషితో ఉన్నత స్థాయికి చేరుకున్న హోంమంత్రి వంగలపుడి అనిత పై వైసీపీ నాయకుడు మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన వ్యాఖ్యలు విచారకరమని ఎమ్మెల్యేబొజ్జల సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన మహిళగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొని రాష్ట్ర హోం మంత్రి పదవిని అధిరోహించడం ఆమె పట్టుదలకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ఎక్కడ రాజీ పడకుండా ముందుకు పోతున్న హోంమంత్రి పై వ్యక్తిగత విమర్శలు, అనుచిత వ్యాఖ్యలతో ఆమె ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయాలని చేసే ప్రయత్నాలు ఫలించవన్నారు. ప్రజల మద్దతుతో ఆమె మరింత బలంగా ముందుకు సాగుతారు. మహిళలను అవమానించే వారిని సమాజమే తగిన విధంగా శిక్షిస్తుందని ఆయన ఆశభావం వ్యక్తం చేసారు. అలాగే గతంలో వైయస్ జగన సతీమణి భారతి పై వ్యక్తిగతంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ సామాజిక మాధ్యమాలలో అనుచిత వాక్యలు చెయ్యడంతో యువ నాయకుడు నారా లోకేష్ స్పందించి ప్రభుత్వం ద్వారా కేసు నమోదు చేసి జైలు కు పంపడం జరిగిందన్నారు. అయితే నేడు గుడివాడ అమర్‌నాథ్ హోంమంత్రి పై చేసిన వాక్యాలకు వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి ఏం చర్యలు తీసుకుంటారో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## శ్రీకాళహస్తి కోర్టుకు న్యాయమూర్తులు నియమించండి.



శ్రీకాళహస్తి, జూన్ 16,మనం న్యూస్. ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణంలో ఉన్న వివిధ కోర్టులకు న్యాయమూర్తులు నియమించాలని శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. మంగళవారం ఉదయం అధ్యక్షులు ఆరంభాకం ముని ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎం. తులసీరామ్, ఉపాధ్యక్షులు కాకి చిన్న అంకయ్య ఆధ్వర్యంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్, సీనియర్ సివిల్ జడ్జి, 12వ అదనపు సెషన్స్ జిల్లా జడ్జ్ కోర్టులకు న్యాయమూర్తుల నియామకం జరగకపోవడంతో కక్షిదారులు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఫోర్ట్ పోలియో జడ్జిని, జిల్లా ప్రధాన జడ్జిని కలిసి వినతి పత్రాలు అందజేసి తగు చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు కోర్టులకు జడ్జి లు లేకపోవడంతో కక్షిదారులతోపాటు జూనియర్ న్యాయవాదులు పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేద వ్యక్తం చేశారు. న్యాయవాదుల ఐక్యతగా కలిసి సమస్యను రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయించారు. సమస్యను వీలైనంత త్వరగా పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ న్యాయవాదులు ఉదయనాథ్, చెంబేటి ప్రభాకర్ రెడ్డి, పొన్నేపల్లి వెంకటాచలపతి, దశరథ రామిరెడ్డి, భక్తవత్సలా నాయుడు, కన్నలి ప్రభాకర్ రెడ్డి, వీర రాఘవరెడ్డి, వెంకటస్వామి, కే.కుమార్, మల్లికార్జునయ్య, వడకలూరు మస్తానయ్య పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## వైకాపా స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జలతో వైకాపా స్టేట్ జాయింట్ సెక్రటరీ మాసూమ్ రఫీ భేటి



కలికిరి జూన్ 16 మనం న్యూస్ :వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జలు రామకృష్ణారెడ్డి తో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాసూమ్ రఫీ భేటీ అయ్యారు. తాడేపల్లి లోని వైకాపా కేంద్ర కార్యాలయం లో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి, శాలువాతో సత్కరించారు. అనంతరం రామకృష్ణారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ లక్ష్మీ గ్రూప్ విద్యార్థులకు విద్య సమగ్రి



వెదురు కుప్పం.మనం న్యూస్ జూన్ 16: వెదురుకుప్పం మండలం మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల ముతాలం విద్యార్థులకు శ్రీ లక్ష్మి గ్రూప్స్ ప్రొపెరేటర్ ప్రసాద్, ఆధ్వర్యంలో విద్యా సామాగ్రి (పెన్నులు, పెన్సిల్స్, నోటుబుక్స్, టేబుల్స్ బుక్, స్లేట్స్, రోల్, చాకలేట్స్, బిస్కేట్స్ )పంపిణి పంపిణి చేసారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భారత పౌరులు, ఇలాంటి మారుమూల గ్రామంలో ఉన్నా పిల్లలందరూ బాగా చదివి సమాజంలో మంచి స్థాయికి ఎదగాలని, ఉన్నత సదువులు సదవాలని, గొప్పవారు కావాలని విద్యాతులనుద్దేసిన్సి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి గ్రూప్స్ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణి చేయడం లో సహకరించారు. స్కూల్ టీచర్ గంగాధరం మరియు గ్రామస్తులు లక్ష్మి గ్రూప్ అధినేత కే. ప్రసాద్ గారికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.


## డిప్యూటీ ఎంపీడీవోను సన్మానించిన కూటమి నాయకులు



చౌడేపల్లి జూన్ 16 మనం: మండల డిప్యూటీ ఎంపీడీవో గఫూర్ను కూటమి జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు స్థానిక పరిపాలన భవనంలో నాయకులు ఆయనను కలిశారు ప్రతిదినం తెల్లవారుజామున మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో పర్యటిస్తూ పల్లె జనానికి పారిశుద్ధం పరిశుభ్రతపై అవగాహన కల్పించడం కాకుండా చెత్త సేకరణ కేంద్రాల వద్దకు వెళ్లి వర్మి కంపోస్ట్ వంటి సేంద్రియ ఎరువుల తయారీలో అందరికీ అవగాహన కల్పించే ప్రయత్నాలు చేస్తున్నారు అంతేకాకుండా ఇంటి పన్ను విషయంలో ముందంజలో ఉన్నారు ఇటీవల పెద్ద ఎల్లకుంట్లలో మంచినీటి సమస్య వస్తే విద్యుత్ అధికారులతో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్ను అమర్చి తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేశారు దీంతో జనసేన నాయకుడు గందోడి చరణ్ కుమార్ రాయల్ సింగిల్ విండో చైర్మన్ హరి రాయల్ కార్తీక్ తదితరులు డిప్యూటీ ఎంపీడీవో గఫూర్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## చౌడేపల్లిడిసిసిబి బ్యాంకులో డిపాజిట్లకు భద్రత

● మేనేజర్.నాగవేణి




చౌడేపల్లి జూన్ 16 మనం: డిసిసి బ్యాంకుల్లో డిపాజిట్లకు భద్రత ఉంటుందని బ్యాంకు మేనేజర్ నాగవేణి అన్నారు మంగళవారం చౌడేపల్లి బ్రాంచ్ నందు వినియోగదారుల సమావేశం జరిగింది డిసిసి బ్యాంకులో అత్యధిక వడ్డీ డిపాజిట్ పై ఉంటుందన్నారు రైతులకు దీర్ఘ స్వల్పకాలిక రుణాలు మంజూరు చేస్తారన్నారు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు హౌసింగ్ లోన్ అందివ్వడం జరుగుతుందన్నారు బంగారు పై రుణాలు సైతం అందిస్తామన్నారు ఈ అవకాశాలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది వినియోగదారులు పాల్గొన్నారు

## స్టాప్ డయేరియా కార్యక్రమమును విజయవంతం చేద్దాం.

● డాక్టర్ రాధా మాధవి.

పీలేరు జూన్ 16మనం న్యూస్: రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో స్టాఫ్ డయేరియా కార్యక్రమం పై అవగాహన ర్యాలీమంగళవారం రేగళ్ళుప్రాథమిక ఆరోగ్య కేంద్రంవైద్యాధికారిడాక్టర్ రాధా మాధవి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ సందర్భంగా డాక్టర్ రాధా మాధవి మాట్లాడుతూ డయేరియా కార్యక్రమముజూన్ 16 నుండిజూలై 31 వరకు జరుగునని, 0-5 సంవత్సరాల పిల్లలలో మరణాలకుకారణమవుతున్నటువంటి జబ్బుల్లో డయేరియా కూడా ఒకటనిప్రతి ఒక్కరు అప్రమత్తంగా అవగాహన కల్గి ఉండాలని, ఈ కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలు ప్రతి గృహమును సందర్శించి పిల్లల తల్లులకు వీటిపై అవగాహనవ్యక్తిగత పరిశుభ్రతలో భాగంగా చేతులు పరిశుభ్రంగా కడుకోవాలని దీనిని దీనివలన డయేరియా వంటి వ్యాధులుదరి చేరవని ప్రతి ఆశా కార్యకర్త విధిగా వివరించవలెననిఅన్నారు. ఈ కార్యక్రమంలో రేగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర హెచ్. ఈ కృష్ణమ్మ, రాజా రమణి పర్యవేక్షకులు చిన్నప్ప, ఆరోగ్య సహాయకులుమనోహర్, శివ ఏ.యన్.యమ్ లు ద్రాక్షాయణి, రమాదేవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివుని దర్శించుకున్న ఎంపీ రాజేష్ వర్మ.



శ్రీకాళహస్తి, జూన్ 16,మనం న్యూస్.ఎంపీ,మినిస్టర్ అఫ్ హోమ్ అఫైర్స్ రాజేష్ వర్మ మంగళవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా అయన రాహుకేతు పూజలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు వారికి అభిషేకం,దర్శన ఏర్పాట్లు కల్పించి, ఆలయ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం ఆలయ ఏ ఈ ఓ విద్యాసాగర్ రెడ్డి , ప్రోటోకాల్ ఏఈ వో లోకేష్ బాబు , ఏపీ ఆర్ ఓ రవి , ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్ , టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వెంకటస్వామి వి ఆర్ ఓ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మనం





## తిరుచానూరు మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

తిరుపతి రూరల్, జూన్ 16 మనం న్యూస్: తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడ) పరిధిలోని తిరుచానూరు మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధి, విస్తరణ పనులపై జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, టిటిడి సివి అండ్ ఎస్ ఓ మురళీకృష్ణ, టీటీడీ జేఈవో శరత్, చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నాని, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డిలతో కలసి కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుచానూరు ప్రాంతంలో మాస్టర్ ప్లాన్‌లో ప్రతిపాదించిన రహదారుల అభివృద్ధికి అవసరమైన అంచనాలను తక్షణమే సిద్ధం చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. రహదారి విస్తరణకు అవసరమైన భూసేకరణ, టిడిఆర్ ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. విస్తరణ సందర్భంగా సంబంధిత ఆస్తులు, గృహాల వివరాలను రెవెన్యూ శాఖ తుడా అధికారులు సమన్వయంతో పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. భూసర్వే, హద్దుల నిర్ధారణ, ఆస్తుల వివరాల సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి తదుపరి చర్యలకు మార్గం సుగమం చేయాలని పేర్కొన్నారు.తిరుచానూరు ప్రాంతంలో మాస్టర్ ప్లాన్ పనులను సంబంధిత అధికారులు అందరు కలసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తి చేసి, భక్తులు స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ శరదా దేవి, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, ఏఎస్పి శ్రీనివాసరావు,డి పి ఓ సుశీలా దేవి, తుడా ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా అధికారులు, టి టి డి అధికారులు, జిల్లా అధికారులు తహసీల్దార్లు, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల ఎస్వీ హైస్కూలు పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



తిరుపతి రూరల్ జూన్ 16 మనం న్యూస్ : తిరుమలలో అడుగుపెట్టడమే జన్మ ధన్యంగా భావిస్తారు అలాంటిది తిరుమలలో చదువుకునే అదృష్టం వస్తే అది స్వామివారి ఆశీస్సులు గానే భావించాలి అలా తిరుమల ఎస్ వి హైస్కూల్లో పదవ తరగతి చదివిన 19 91 -92 లో బ్యాచ్ విద్యార్థులు తమ చిన్ననాటి స్నేహాన్ని మరోసారి గుర్తు చేసుకున్నారు.. దాదాపు 34 ఏళ్ల సంవత్సరాలు తర్వాత అందరూ కలిసి ఒకే వేదిక పంచుకున్నారు.. ఆనాటి జ్ఞాపకాలను , మధురానుభూతులను మనసారా గుర్తుచేసుకొన్నారు.. ఒక్కసారిగా చిన్నతనానికి వెళ్లిపోయి పాఠశాల విద్యార్థులుగా మారిపోయారు ఆటలతో పాటలతో హోలెత్తించారు.. తిరుపతి సమీపంలోని దుర్గ సముద్రం లో మామిడి తోటలో ఆత్మీయంగా ఒకరికొకరి కలుసుకొని కష్టసుఖాలు తెలుసుకుంటూ చిన్ననాటి స్నేహాన్ని మనసారా తలుచుకొని భావోద్వేగానికి గురయ్యారు ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన మునిరాము ,మమత, రాధిక ws భాస్కర్, రెడ్డి శేఖర్, దాచేపల్లి కిరణ్ తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు

## రేపే చిన్నగొట్టిగల్లు మండల సర్వసభ్య సమావేశం

చిన్నగొట్టిగల్లు జూన్ 16 మనం న్యూస్: చిన్నగొట్టిగల్లు మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 18వ తేదీ గురువారం ఉదయం 10:30గం, లకు జరుగునని ఎంపీడీవో గిడ్డయ్య తెలిపారు. ఎంపీపీ యుగంధర్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి జడ్పీటీసీ, ఎంపీటీసీలు,సింగిల్ విండో చైర్మన్,ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ తమ ఎజెండాలతో తప్పకుండా హాజరు కావాలని కోరారు.

## మరణించిన మిత్రుడి కుటుంబానికి 2001 2002 పూర్వపు విద్యార్థులుఆర్థిక సాయం.



చౌడేపల్లి జూన్ 16 మనం: మరణించిన మిత్రుడి కుటుంబానికి సహచరులు ఆర్థిక సాయం చేశారు చౌడేపల్లి ఉన్నత పాఠశాలలో 2001-02 పూర్వపు విద్యార్థులలో ఒకరైన శ్రీనివాసులు మేస్త్రి పని చేసుకుంటూ జీవిస్తున్నాడు చిన్న కొండా మరి కి చెందిన అతను ఆకస్మికంగా మృతి చెందాడు దీంతో పూర్వపు విద్యార్థులు అందరూ కలిసి రూ 26 వేలను మృతుడి తండ్రికి అందించారు మృతుడు శ్రీనివాసులు కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో 2001-02 పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు

## వైసిపినేతల అరాచకానికి అమరుడైన అమర్నాథ్ గౌడ్.

● ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి




శ్రీకాళహస్తి, జూన్ 16,మనం న్యూస్:స్వర్గీయ నందమూరి తారక రామారావు గ ఆత్మ బంధువులైన బిసి వర్గాలకు చెందిన వారిపై కక్ష పెంచుకున్న వైసిపి అరాచకానికి అమర్‌నాథ్ గౌడ్ అమరుడయ్యాడని శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతల అరాచకానికి అశువులు బాసిన అమర్నాథ్ గౌడ్ మూడవ వర్ధంతి సందర్భంగా మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాలుడి చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పసి పిల్లాడిని కూడా చూడకుండా పెట్రోల్ పోసి తగలబెట్టేసిన వైసీపీ దుర్మార్గానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. అమర్నాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని నేతలు కోరారు.కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డా.జి.దశరథాచారి, యం.సుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యం.రవి., రెడ్డివారి గురవారెడ్డి, కామేష్ యాదవ్, కొట్టే సాయి, విజయకుమార్, నాగరాజు నాయుడు, కృష్ణయాదవ్, మునిరాజా నాయుడు, సుబ్రహ్మణ్యం రెడ్డి, శ్రీమతి రేణుకా దేవి, బిజెపి నాయకులు చంద్రప్ప, డా.యం.ఉమేష్ రావు, వజ్రం కిషోర్, కె.వి.ప్రతాప్, బుజ్జి, జయప్రకాష్, కోట చంద్రశేఖర్, మునిరాజా యాదవ్, బీమాల భాస్కర్, చిల్లకూరు మణి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్సీపురంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026 పరిశీలన ప్రారంభం.


● 3500 కుటుంబాలకు ఎన్యుమరేషన్ ఫారమ్స్ పంపిణీ



రామచంద్రపురం: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమం ప్రారంభించామని తహశీల్దార్ యు మధుసూదన్ రావు తెలిపారు. మంగళవారం మండలంలోని 23 పంచాయతీలలో 40 పోలింగ్ కేంద్రాలలో కార్యక్రమం బి ఎల్ వో లు శరవేగంగా ప్రారంభించారు. మండలంలో 26,0052 ఓటర్లను 2002 ఓటర్ల జాబితాకు అనుసంధానం చేసామన్నారు. గ్రామాలలో బి ఎల్ వో లు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ దరఖాస్తులను 3,500 కుటుంబాలకు అందజేసినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ మధుసూదన్ రావు తెలిపారు. బి ఎల్ వో లు ఓటర్ల పరిశీలన కార్యక్రమాన్ని పారదర్శకంగా, తప్పులు తడకలు లేకుండా చేపట్టి, నాణ్యతతో కూడిన ఓటర్ల జాబితాను తయారీ చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 కార్యక్రమంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్యుమరేషన్ ఫారమ్స్ లో పూర్తి సమాచారంతో ఓటర్ల కలర్ ఫోటోలు జతపరిచి బిఎల్ఓ లకు అందచేయాలని ఆయన కోరారు.

## ఉగ్రాణం ఇన్స్పెక్టర్ ప్రసాద్ కు ఘన సత్కారం

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఉగ్రాణం ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ బదిలీపై తిరుమల శ్రీవారి ఆలయ పోటు ఇన్స్పెక్టర్ గా వెళుతున్న టి.ప్రసాద్ ను ఆలయాధికారులు



ఘనంగా సత్కరించారు. మంగళవారం ఆలయంలోని డిప్యూటీ ఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో ఆయన్ను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన విధి నిర్వహణలో కనబరిచిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏవిఎస్వో రాధాకృష్ణ, సూపరింటెండెంట్ శ్రీవాణి, ఇన్స్పెక్టర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## "ఉప్పాలఅమర్‌నాథ్"నుపెట్రోల్‌పోసిసజీవదహనం చేసింది గత ప్రభుత్వమే కదా: జి నరసింహ యాదవ్




తిరుపతి జూన్16మనం న్యూస్:వైఎస్సార్ సిపి గత ప్రభుత్వం లోఉప్పాల అమర్‌నాథ్ ఘోర హత్య జరిగిన సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ బాధితుడి కుటుంబానికి అండగా నిలిచాయి. ఆ తర్వాత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈ కేసు విషయంలో కొన్ని కీలక చర్యలు తీసుకుంది. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ అన్నారు. ప్రతిపక్ష నేతగా చంద్రబాబు నాయుడు స్వయంగా బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పలవారిపాలెం గ్రామానికి వెళ్లి, అమర్‌నాథ్ తల్లి, అక్కను పరామర్శించి ధైర్యం చెప్పి 10లక్షలు. ఆర్థిక సహాయం చేశారన్నారు. అమర్‌నాథ్ సోదరి చదువు, భవిష్యత్తు బాధ్యతలను తాను చూసుకుంటానని, ఆమెను దత్తత తీసుకుంటున్నట్లు ఆనాడే చంద్రబాబు ప్రకటించారు.అప్పట్లో వైసిపి ప్రభుత్వ అండతో స్థానిక పోలీసులు కేసును పక్కదారి పట్టించారన్నారు. ఇందులో భాగంగానే అమర్‌నాథ్ కేసు దర్యాప్తును వేగవంతం చేసి, కోర్టులో పక్కాగా చార్జ్‌షీట్ దాఖలు చేసేలా చర్యలు తీసుకున్నారు. అమర్‌నాథ్‌ను చంపిన నిందితులు గంజాయికి బానిసలని తేలడంతో.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దారుణాలు పునరావృతం కాకుండా ఉండటమే అమర్‌నాథ్‌కు ఇచ్చే "నిజమైన నివాళి" అని ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. బాధిత కుటుంబానికి స్థానిక బాపట్ల జిల్లా రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ప్రస్తుతం రెవెన్యూ మంత్రి గా ఉన్న కీలక నేత మొదటి నుండి ఈ కుటుంబానికి అండగా ఉంటూ, కేసు కోర్టు విచారణ సజావుగా సాగేలా పర్యవేక్షిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పరిపాలనలో బీసీలు, ఎస్సీలు, మైనార్టీలను ఎంతో మందిని పొట్టన పెట్టుకున్న చరిత్ర వైసిపి ప్రభుత్వానిది కాబట్టి ప్రజలందరూ అలాంటి పార్టీ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

## తిరుపతి జిల్లా కలెక్టర్ కలిసిన ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్




తిరుపతి,జూన్ 16, మనం న్యూస్:తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ను కలిసిన ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ గిరిబాబు, జిల్లా అధ్యక్షులు వీర కిరణ్.ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న వైద్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, కాంట్రాక్టు ఉద్యోగులకు 100% వేతనం అమలు చేయాలని, ఎస్విఆర్ ప్రభుత్వ సరోజిని ఆసుపత్రి నందు రెగ్యులర్ అయినా ఉద్యోగులకు ప్రొఫెషన్ డిక్లరేషన్ ఇవ్వాలని , ఔట్సోర్సింగ్ ఉద్యోగంలో నియామకం పొందిన వారికి జీతాలు చెల్లించాలని. జిల్లాలో ఖాళీ ఉన్న పారామెడికల్,నర్సింగ్, ఉద్యోగుల ను భర్తీ చేయాలని, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షులు ఎస్. సురేష్ బాబు, రఘు లలిత్ మరియు గురు కుమార్ తదుతరులు పాల్గొన్నారు.

## ఎస్. ఐ. ఆర్ కార్యక్రమంలో టిడిపి నాయకులు

తిరుపతి మే 16 మనం న్యూస్ : భారత ఎన్నికల సంఘం తలపెట్టిన ఎస్. ఐ. ఆర్ (స్పెషల్ ఇంటెన్షవ్ రెవిషన్ ) శిక్షణా కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ తిరుపతి ఇంచార్జ మన్నూరు సుగుణమ్మ ఆదేశాల మేరకు క్లస్టర్ ఇంచార్జ మునిశేఖర్ రాయల్, యూనిట్ ఇంచార్జ సత్తు మధుసూదన్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు లోకానదాం యాదవ్ సమక్షంలో 164 బూత్ కన్వీనర్ జగన్నాథం , సుబ్రహ్మణ్యం లు కార్యకర్తలతో కలిసి ప్రజలకు అవగాహన కల్పిస్తూ సార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా బి ఎల్. ఒ తో కలిసి ఇంటింటికి వెళ్లి ఎనిమురేషన్ ఫారం లను ప్రజలకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బూత్ నాయకులు లోకేష్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతకు జిల్లా పోలీసులు ప్రత్యేక ప్రాధాన్యత.

(మొదటి పేజీ తరువాయి)

తహసీల్దార్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు, ద్వాక్రా సంఘాల మహిళలు, సంగమిత్రలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రేణిగుంట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న సేవలు, అత్యవసర సహాయ నంబర్లు, సైబర్ మోసాల నివారణ, గృహ హింస, వేధింపులు, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, మాట్లాడుతూ, "మహిళల భద్రతకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.

## వైసీపీ లేనిపోని ఆరోపణలు కట్టిపెట్టాలి మా భూమిపై వివాదం వద్దు

శాంతిపురం మండలం జూన్ 16 మనం న్యూస్:శాం తిపురంలో ఉన్న ఆరిముత్తనపల్లి రెవెన్యూ సర్వేనెంబర్ 63/1లో ఉన్న తమ సొంత భూమిపై వివాదం చేయవద్దని కేజి నరసింహులు నాయుడు తెలిపారు.ఈ మేరకు ఆయన మంగళవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. తమ పూర్వీకులు కొనుగోలు చేసిన ఆస్థిపై గత 46 ఏళ్లుగా వివాదం సృష్టించారన్నారు. దీనిపై కుప్పం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, అదనపు జిల్లా జడ్జి కోర్టు, హైకోర్టులో తమకు అనుకూలంగా తీర్పులు వచ్చాయన్నారు. దీంతో అధికారులు 12 సెంట్లను ప్రాథమిక పాఠశాల, పోలీస్ ఔట్ పోస్టుకు వదిలిపెట్టి మిగతా 14 సెంట్లను తనకు అప్పగించారని తెలిపారు. ఇందులో ఊరికే అధికార పార్టీకి చెందిన తెలుగుదేశం పార్టీని ఇన్వాల్వ్ చేయడం లేనిపోని మాటలు చెప్పడం బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంటనే మానుకోవాలని అలా మానుకొని పక్షంలో అత్యున్నత న్యాయస్థానం తీర్పు ప్రకారం ఎవరైతే చిల్లర రాజకీయ మాటలు మాట్లాడుతున్నారో వారందరి మీద న్యాయపరమైనటువంటి చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## బస్సు–ట్రాక్టర్ ఢీ: పలువురికి గాయాలు




పూతలపట్టు జూన్ 16 మనం న్యూస్: బస్సు ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో పలువరకి గాయాలైన సంఘటన గాజులపల్లి వద్ద మంగళ రాత్రి జరిగింది.ఐరాల మండలం గాజులపల్లి సమీపంలో మంగళవారం బస్సు, ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో పలువురు గాయపడ్డారు. స్థానికుల వివరాల మేరకు, సింగిల్ లైట్‌తో వస్తున్న ట్రాక్టర్‌ను ఎదురుగా వస్తున్న బస్సు ఢీకొనడంతో బస్సు అదుపుతప్పి సమీపంలోని మామిడి తోటలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న కొందరికి స్వల్ప గాయాలయ్యాయి.ప్రమాద సమయంలో బస్సు డ్రైవర్ వాహనంలో ఇరుక్కుపోగా, స్థానికులు జేసీబీ సహాయంతో అతడిని బయటకు తీసి చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## శక్తి యాప్ ఉపయోగం పై విద్యార్థులు శిక్షణ



శాంతిపురం మండలం జూన్ 16 మనం న్యూస్:చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడీ ఆదేశాల మేరకు,కుప్పం ఎస్డిపిఓ బి. పార్థసారధి సూచనల మేరకు పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులలో అవగాహన పెంపొందించేందుకు పోలీసు సిబ్బంది ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.ఈ కార్యక్రమాలలో భాగంగా పాఠశాలలలో క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ (మహిళలపై నేరాలు), మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, అలాగే శక్తి యాప్ ఉపయోగాలు మరియు అత్యవసర పరిస్థితుల్లో దాని వినియోగ విధానం గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది.విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు, తమ హక్కులు, భద్రతా చర్యలు మరియు అత్యవసర సహాయ సదుపాయాలపై అవగాహన కలిగి ఉండేలా ఈ అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి రాళ్ళబూదుగురు ఎస్సై ఐ నరేష్ తెలిపారు.

## నగర పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

● కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి



మన ఇంటితోపాటు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి అన్నారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా మంగళవారం నగరంలోని ఉపాధ్యాయ నగర్, రాయల్ నగర్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా నగరంలోని అన్ని వార్డుల్లో పారిశుద్య పనులు చేపడుతున్నామని తెలిపారు. ఉపాధ్యాయ నగర్ సమీపంలోనికి ఇటీవల చిరుత పులి వచ్చిందని తెలిపారని అన్నారు. ఆహార వ్యర్థాలు రోడ్లపక్కన పడేయడం వలన కుక్కలు, వన్యప్రాణులు వస్తున్నాయని తెలిపారు. వీటి కొరకు చిరుతలు వస్తున్నాయని తెలిపారు. కావున వ్యర్థాలను రోడ్లపక్కన, కాలువల్లో వేయవద్దని తెలిపారు. రాయల్ నగర్లో ప్రజలు పలు సమస్యలను వివరించారని వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. రాయల్ నగర్ నందు పడిపోయేందుకు సిద్ధంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.మహేష్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, స్వర్ణ వార్డు కార్యదర్సులు, పారిశుద్య సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు సంస్థలో దివ్యాంగులకు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమం



మదనపల్లె జూన్ 16,మనం న్యూస్:మదనపల్లి, అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థ లోని దివ్యాంగులకు మరియు వృద్ధులకు తులసి రాం తన శ్రేయోభిలాషి అయిన స్నేహిత జన్మదిన సందర్భంగా జూన్ 15వ తేదీన అన్నదాన కార్యక్రమం మదనపల్లికి సమీపంని పుంగనూరు రోడ్ నందు గల విలేజ్ రెస్టారెంట్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటిగా వెలుగు సెక్రటరీ యం . ఉదయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగులకు , వృద్ధులకు మరియు సిబ్బందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం అందరి సమక్షంలో కేక్ కట్ చేయగా అందరు కలిసి స్నేహిత కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తులసి రాం మాట్లాడుతూ మా శ్రేయోభిలాషి అయిన స్నేహిత జన్మదినం ను మీ అందరి మధ్యలో జరుపుకోవడం మాకెంతో సంతోషంగా ఉందని, ప్రతి సంవత్సరం జూన్ 15వ తేదీన వెలుగు సంస్థ లో భోజనాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.అనంతం వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ స్నేహిత జన్మదిన వేడుక సందర్భంగా మా అందరికి భోజనాలు ఏర్పాటు చేసిన తులసి రాం కి మరియు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు . చివరిగా యం. ఉదయ్ మోహన్ రెడ్డి మరియు వెలుగు సిబ్బంది తులసి రాం కి శాలువాతో సత్కరించి , మొమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో విలేజ్ రెస్టారెంట్ యజమాన్యులు తులసిరాం, వెలుగు సెక్రటరీ యం. ఉదయ్ మోహన్ రెడ్డి, వెలుగు సూపరింటెండెంట్ యం. ఉదయ్ కుమార్ రెడ్డి, ఈసీ మెంబెర్ యం. సుజాత, సోషల్ వర్కర్ యం. గీత, వార్డెన్ యం. స్వీటీ, సిబ్బంది, దివ్యాంగులు, వృద్ధులు పాల్గొన్నారు.